# చుట్టుకొలతలు

## చుట్టు కొలతని ఎలా లెక్క కట్టాలి.




చుట్టు కొలత = 5 సెం.మీ + 5సెం.మీ +8సెం.మీ + 8సెం.మీ + 8సెం.మీ

=34 సెం.మీ

. మూసి వేసిన ప్రదేశపు అన్ని భుజాల పొడువులను కూడిక చేస్తే అది చుట్టుకొలత అవుతుంది.

**చుట్టుకొలత అంటే ఏంటి?**




. చుట్టు కొలతని పరిధి అని కూడా అంటారు. దీన్ని ఆంగ్లంలో ఫిరమీటర్ అని పిలుస్తారు.

**చుట్టుకొలతకి ప్రమాణం (యూనిట్స్) ఏమిటి?**

చుట్టు కొలతను కొలవడానికి మీటరు, సెంటీమీటరు, కిలో మీటర్, అనే యూనిట్లు ఉపయోగిస్తారు. ఏదైనా ఆకారం యొక్క పొడవు మీటర్ యూనిట్స్‌లో ఉంటే ఆ ఆకారం యొక్క చుట్టు కొలత కూడా మీటర్ల యూనిట్ లోనే ఉంటుంది.

మీ ఊరియొక్క చిత్రపటం ప్రక్కన ఇవ్వబడింది. మీ ఊరియొక్క చుట్టు కొలతని కనుక్కోండి.

చుట్టు కొలతకి సరైన యూనిట్‌ని (ప్రమాణాన్ని) రాయండి.




చుట్టు కొలతల ఉపయోగం ఏమిటి – వీటిని ఎక్కడ ఉపయోగిస్తారు?

వేర్వేరు పనులలో చుట్టుకొలతను కొలుస్తూ ఉంటారు. పోలాల్లో నాలుగువైపుల నుండి ప్రహరీ లేదా కంచె వేయడానికి, ప్రహరీని కొలవడానికి గల తాడు యొక్క పొడవుని కొలవడానికి, మొదలైనవి.

**చతురస్రం యొక్క చుట్టుకొలతని ఎలా కొలుస్తారు?**

నాలుగు భుజాల పొడవుల మొత్తాన్ని చుట్టుకొలత అంటారు.




ఈ నాలుగు భుజాల పొడవులను కలపవలెను.

8సెం.మీ + 8సెం.మీ + 8సెం.మీ + 8సెం.మీ = 32 సెం.మీ

కానీ చతురస్రం యొక్క నాలుగు భుజాలు సమానంగా ఉన్నాయి.

అందువల్ల భుజం+భుజం+ భుజం+భుజం = 4×భుజాలు.

చతురస్రం యొక్క చుట్టు కొలత = 4×భుజాలు

= 4×8

32 సెం.మీ

✷ చతురస్రం యొక్క చుట్టుకొలతను కొలవడానికి 4సార్లు కూడవల్సిన అవసరం లేదు.

✷ చతురస్రంలో ఒక భుజం యొక్క యూనిట్‌ని 4 చేత గుణించగా చుట్టుకొలత వచ్చును.

**ఏదైనా దీర్ఘ చతురస్రం యొక్క చుట్టుకొలతను ఎలా కొలవాలి?**

✷ దీర్ఘచతురస్రం యొక్క అన్ని భుజాలు కలిపితే చుట్టుకొలత అవుతుంది.




పద్ధతి 1:- ఈ దీర్ఘ చతురస్రం యొక్క చుట్టుకొలత

= 9 సెం.మీ + 5సెం.మీ +9సెం.మీ+ 5సెం.మీ

= 28 సెం.మీటర్లు




పద్ధతి 2:- దీర్ఘ చతురస్రం యొక్క ఎదురెదురు భుజాలు సమానంగా ఉంటాయని తెలుసు. అంటే ప్రతీ దీర్ఘ చతురస్రంలో రెండుపొడవులు మరియు రెండు వెడల్పులు ఉంటాయి. దీర్ఘచతురస్రం యొక్క చుట్టు కొలత = 2 పొడవు + 2 వెడల్పులు

= 2 (పొడవు + వెడల్పు)

✷ దీర్ఘ చతురస్రం యొక్క పొడవు, వెడల్పులను 2 చే గుణించగా చుట్టు కొలత వస్తుంది. ఎలా అంటే పైన ఇచ్చిన దీర్ఘ చతురస్రం యొక్క పొడవు 9 సెం.మీ మరియు వెడల్పు 5 సెం.మీ అందువల్ల 2×(9+5) సెం.మీ = 2×(14) సెం.మీ = 28 సెంటీ మీటర్లు







విషమబాహు త్రిభుజం యొక్క చుట్టు కొలత:-

ఈ త్రిభుజం యొక్క అన్ని భుజాలు వేరు వేరు కొలతలు గల్గినవి. అందువల్ల దీనిని విషమ బహుత్రిభుజం అంటారు.

ఈ త్రిభుజం యొక్క చుట్టు కొలత= 8సెం.మీ+5సె.మీ

ఏదైనా విషమ బాహుత్రిభుజం యొక్క చుట్టుకొలత కనుగొనడానికి మూడు భుజాలను కూడవల్సి ఉంటుంది.

సమబాహు త్రిభుజం యొక్క చుట్టుకొలత:- ఈ త్రిభుజంలో అన్ని భుజాలు సమానంగా ఉంటాయి. దీనిని సమబహు త్రిభుజం లేదా సమాంతర త్రిభుజం అంటారు.

| |
|---|
| సమ బాహుత్రిభుజం యొక్క చుట్టుకొలత = 3×ఒక భుజం |

సమాంతర త్రిభుజం యొక్క చుట్టుకొలత = 3×8 సెం.మీ = 24 సెం.మీ

చందువాళ్ళ తాత ఈ పొలంలో రోజుకు 4సార్లు తిరుగుతారు.

అయితే ఆయన రోజుకి ఎంతదూరం నడుస్తారో చెప్పగలరా?



✷ ఒకసారి వెళ్ళి తిరిగి రావడానికి పట్టే దూరం =

✷ నాలుగు సార్లు నడకలో తాత నడిచిన దూరం = 4×ఒకసారి వెళ్ళి వచ్చే దూరం